e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 07-11-2025 సంపుటి : 1 సంచిక :141 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## న్యూయార్క్ క్యూబాలా మారుతుంది

న్యూయార్క్ కొత్త మేయర్ జోహ్రాన్ మమ్దానీపై ట్రంప్ తీవ్ర విమర్శలు

మమ్దానీ ఒక కమ్యూనిస్ట్ అని, న్యూయార్క్‌ను క్యూబాలా మారుస్తారని ఆరోపణ

ఆయన పాలనలో ప్రజలు ఫ్లోరిడాకు పారిపోతారంటూ జోస్యం

ట్రంప్‌కు గట్టిగా బదులిచ్చిన నూతన మేయర్ మమ్దానీ

ట్రంప్ లాంటి బిలియనీర్ల అవినీతికి చరమగీతం పాడుతామని హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, న్యూయార్క్ నగరానికి కొత్తగా ఎన్నికైన మేయర్ జోహ్రాన్ మమ్దానీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డెమొక్రాటిక్ సోషలిస్ట్ అయిన మమ్దానీ ఒక 'కమ్యూనిస్ట్' అని ఆరోపించిన ట్రంప్, ఆయన గెలుపుతో న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా లేదా సోషలిస్ట్ వెనిజులాగా మారిపోతుందని హెచ్చరించారు. ఈ మార్పుల కారణంగా మిగతా 2లో

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు



పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు

మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన

అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ

షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి

తన భార్యను ఏకాంత నిర్బంధంలో ఉంచి వేధిస్తున్నారని ఆవేదన

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..
# వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

ప్రతి విషయంలో గోతికాడ నక్కల్లాగా ఎదురుచూస్తున్నాయి: హోంమంత్రి అనిత

డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల

ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత

వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు

కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ



ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" మిగతా 2లో

## చంద్రబాబు మంచి చేయకపోగా..
# చెడు చేస్తున్నారు

గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.

. మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారని అన్నారు.

అలాగే, సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు.

రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశమయ్యారు.

కల్మషం లేని రాజకీయ వ్యవస్థ మీ దగ్గర నుంచే ప్రారంభం అవుతుంది.

పలానా వాడు మన రాజకీయ నాయకుడు అని కాలర్ ఎగరేసేకునేలా మనం ఉండాలి.

మనలో ఆ గుణాలను, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి.

ఈ రాష్ట్రం మనది కాబట్టి.. ఈ రాష్ట్రం బాగుండాలని మనమంతా కోరుకుంటున్నాం.

ఉద్యోగాలు సంపాదించుకునే పరిస్థితిలోకి ప్రతి విద్యార్థీ వెళ్లాల్సిన అవసరం ఉంది.కాని, ఆ పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయా?

ఒక్క రాత్రిలోనే ఇవన్నీ జరగవు.


ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి.

**మంచి రాజకీయాలకు బీజం విద్యార్థి దశలోనే పడుతుంది.**

**మీరంతా జెన్ -z తరంలో ఉన్నారు.**

**భావి తరానికి మీరంతా దిక్సూచీ.**

**రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి.**




గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారని అన్నారు. అలాగే, సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. రాజకీయాల్లో తులసి మొక్కల్లాఎదగాలని సూచించారు.వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, మిగతా 2లో

## 6 కోట్ల గోతాలు సిద్ధం



- ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను పరిగణనలోకి తీసుకున్నాం.
- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆరు కోట్ల గోనె సంచులు సిద్ధంగా ఉంచాం.
- వర్షాలు కురిస్తే ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు 50 వేల టార్పాలిన్లు అందుబాటులో ఉంచాం.
- వాటిని అవసరమైనప్పుడు రైతులకు ఉచితంగానే అందజేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను పరిగణనలోకి తీసుకున్నాం. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆరు కోట్ల గోనె సంచులు సిద్ధంగా ఉంచాం. వర్షాలు కురిస్తే మిగతా 2లో

## విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు



- దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వైఎస్ జగన్, నిరంతరం ప్రజా శ్రేయస్సు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకుసాగారు.
- ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు, వేధింపులు, కేసులు, ఒత్తిళ్లు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయలేదు. మిగతా

## బీఆర్ నాయుడుకు
# బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ

**చేతలకు చెల్లుచీటి, కోతలకు ధనుష్కోటి..**

ఏఐ టెక్నాలజీతో శ్రీవారి దర్శనాలు సాధ్యం కాదన్నారు మాజీ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.

బీఆర్ నాయుడుకు బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ అని ఎద్దేవా చేశారు.



ఏఐ టెక్నాలజీతో శ్రీవారి దర్శనాలు సాధ్యం కాదన్నారు మాజీ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. బీఆర్ నాయుడుకు బిల్డప్ ఎక్కువ.. మిగతా 2లో

## సింగపూర్ పర్యటనకు
# 78 మంది ఉత్తమ ఉపాధ్యాయులు

**విద్యాశాఖపై లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష**

ఏపీ విద్యారంగంలో కీలక మార్పులు

అధునాతన విద్యపై అధ్యయనానికి సింగపూర్ కు టీచర్లు

డిసెంబర్ 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీట్

క్షేత్రస్థాయిలోకి వెళ్లాలంటూ డీఈవో, ఎంఈవోలకు ఆదేశాలు

రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు చర్యలు




ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో సంస్కరణలను వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

## ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా..?



- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఈరోజు ఆయన పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు.

హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామా నాగేశ్వర్ రావు నిప్పులు చెరిగారు. మిగతా 2లో

## ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే
# భయపడేది లేదు

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి ఏటీఎంలా మారింది

మరి అడ్డుకోకుండా చేం చేస్తున్నారు?

రేవంత్ రెడ్డి 3 ఫీట్లు ఉన్నాడని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని చురక

కాంగ్రెస్ రాష్ట్రాల ఎన్నికలు తెలంగాణ నుంచి డబ్బులు వెళుతున్నాయని వ్యాఖ్య

కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్

హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ పెరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

ఎన్నికలకు ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నాయి

తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు.

ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు.

**రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం!**

**పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం**

**ఈ విషయాన్ని అమిత్ షా అంగీకరించారు**




తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని మిగతా 2లో

## సెంటిమెంట్‌తో గెలవడం
# అన్ని సమయాల్లో జరగదు



- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు
- సెంటిమెంట్ తో గెలవడం అనేది అన్ని సమయాల్లో జరగదని చెప్పారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సెంటిమెంట్ తో గెలవడం అనేది అన్ని సమయాల్లో జరగదని చెప్పారు.పీజేఆర్ చనిపోయినప్పుడు ఆయన భార్య వెళితే 3గంటల పాటు అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. మిగతా 2లో

## న్యూయార్క్ క్యూబాలా మారుతుంది

న్యూయార్క్ ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సిన పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు. మియామిలో జరిగిన 'అమెరికా బిజినెస్ ఫోరమ్'లో ట్రంప్ మాట్లాడుతూ.. "నవంబర్ 5న అమెరికా ప్రజలు మన ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు. మన సార్వభౌమాధికారాన్ని పునరుద్ధరించుకున్నాం. కానీ నిన్న రాత్రి న్యూయార్క్‌లో మనం మన సార్వభౌమాధికారాన్ని కొద్దిగా కోల్పోయాం. అయినా ఫర్వాలేదు, దాని సంగతి మేం చూసుకుంటాం" అని వ్యాఖ్యానించారు. ధనవంతులపై పన్నులు పెంచి ప్రభుత్వ పథకాలకు నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చి 34 ఏళ్ల మమ్దానీ గెలిచారని, ఆయన విధానాలు డెమొక్రాటిక్ పార్టీ జాతీయ ప్రణాళికకు ప్రతిబింబమని ట్రంప్ ఆరోపించారు. "మన ప్రత్యర్థులు అమెరికాను కమ్యూనిస్ట్ క్యూబాగా, సోషలిస్ట్ వెనిజులాగా మార్చాలని చూస్తున్నారని నేను ఎన్నో ఏళ్లుగా హెచ్చరిస్తున్నాను. ఇప్పుడు డెమొక్రాట్లు ఎంత తీవ్రంగా ఉన్నారంటే, న్యూయార్క్ నగరంలోని కమ్యూనిజం నుంచి పారిపోయి వచ్చేవారికి మియామి త్వరలోనే ఆశ్రయం కల్పిస్తుంది" అని ట్రంప్ అన్నారు. మరోవైపు తన విజయ ప్రసంగంలో మేయర్ జోహ్రాన్ మమ్దానీ నేరుగా ట్రంప్‌ను సవాల్ చేశారు. "డొనాల్డ్ ట్రంప్, నువ్వు చూస్తున్నావని నాకు తెలుసు. నీకోసం నాలుగు మాటలు చెబుతున్నా.. గొంతు పెంచుకో" అంటూ గట్టిగా బదులిచ్చారు. వలసదారుల నాయకత్వంలో న్యూయార్క్‌ను ముందుకు నడిపిస్తామని స్పష్టం చేశారు. "ట్రంప్ వంటి భూస్వాములు, బిలియనీర్లు పన్నులు ఎగ్గొట్టి లబ్ధి పొందే అవినీతి సంస్కృతికి చరమగీతం పాడుతాం. ఒక నిరంకుశుడిని భయపెట్టాలంటే, అతడు అధికారం సంపాదించడానికి దోహదపడిన పరిస్థితులనే కూల్చివేయాలి" అని మమ్దానీ పేర్కొన్నారు. అనంతరం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, మమ్దానీ విజయ ప్రసంగం చాలా 'కోపంగా' ఉందని, ఇది మంచి ప్రారంభం కాదని ట్రంప్ అన్నారు. వాషింగ్టన్ పట్ల గౌరవంగా లేకపోతే ఆయన విజయవంతం కాలేరని సూచించారు. ఇదే క్రమంలో న్యూయార్క్ మాజీ మేయర్ బిల్ డి బ్లాసియో చరిత్రలోనే అత్యంత చెత్త మేయర్ అని కూడా ట్రంప్ విమర్శించారు.

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు. తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. "సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

## 6 కోట్ల గోతాలు సిద్ధం

ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు 50 వేల టార్పాలిన్లు అందుబాటులో ఉంచాం. వాటిని అవసరమైనప్పుడు రైతులకు ఉచితంగానే అందజేస్తాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 'ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ణయించే విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఒకే కంపెనీకి చెందిన మిషన్లు వాడాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ప్రజా పంపిణీ అవసరాల కోసం ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి రూ.12,200కోట్ల విలువైన 51 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యాం. నవంబరులో 11 లక్షలు, డిసెంబరులో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో 4 లక్షల టన్నుల చొప్పున ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేశాం' అన్నారు.

## విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన వైఎస్ జగన్, నిరంతరం ప్రజా శ్రేయస్సు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకుసాగారు. ఈ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు, వేధింపులు, కేసులు, ఒత్తిళ్లు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయలేదు. ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజల ఆకాంక్షలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేశారు. తన 3,648 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా 2,516 గ్రామాల ప్రజలను పలకరించి వారి ఆకాంక్షలను స్వయంగా తెలుసుకున్నారు. ఆప్యాయమైన తన పలకరింపు, చిరునవ్వుతో ప్రతి గుండెను తాకారు. చిన్నారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, రైతులు, ఆటో డ్రైవర్లు, లాయర్లు, వృత్తి పనులు చేసుకునే కార్మికులు, కౌలు రైతులు.. ఇలా అన్ని వర్గాలను పలకరించి అక్కున చేర్చుకున్నారు. వారి కష్టాలను విని తానొస్తే ఏం చేయబోయేది వివరించారు. 124 బహిరంగ సభల ద్వారా పాదయాత్రలో తాను చూసిన అంశాలను, తన అనుభవాలను వివరించడంతోపాటు ప్రజాభిలాషకు అనుగుణంగా అధికారంలోకి వస్తే ఏం చేయబోయేది కూడా ఎప్పటికప్పుడు స్పష్టంగా చెబుతూ వచ్చారు. 55 ఆత్మీయ సమ్మేళనాల ద్వారా కుల వృత్తులను బతికించడానికి ఏం చేయాలనే దానిపై కుల సంఘాలతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు.

## సెంటిమెంట్‌తో గెలవడం అన్ని సమయాల్లో జరగదు

అప్పుడు సెంటిమెంట్ ఏమైందని ప్రశ్నించారు. సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ లోనే బీఆర్ఎస్ గెలిచేదని చెప్పారు. జూబ్లిహిల్స్ లో అనేక సమస్యలు ఉన్నాయని చెప్పారు. ప్రజలు తమ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రజలే ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. అధికార పార్టీగా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వల్లనే జనాలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు. ఒక్క జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోనే 20వేల రేషన్ కార్డులు ఇచ్చామని, ఎన్నికల కోడ్ కారణంగా ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఎన్నికలు పూర్తైన వెంటనే రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర పథకాలు అమలు చేస్తామన్నారు. కారు కావాలా బుల్డోజర్ కావాలా అంటున్నారని కానీ అసలు కారు గుర్తే లేదని చెప్పారు. 30 నుండి 50వేల మెజార్టీతో తాము గెలుస్తున్నామని తెలిపారు. నవీన్ యాదవ్ రౌడీ షీటర్ అయితే కేటీఆర్ ఒక్క ఎఫ్ఐఆర్ తీసుకురావాలన్నారు.

## ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా..?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాగానే ఎన్టీఆర్ విగ్రహం పెడతామని ఈరోజు ఆయన పేరు రేవంత్ రెడ్డి వాడుకుంటున్నాడు. తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు, ఎందుకు ఎన్టీఆర్ విగ్రహం గుర్తుకురాలేదు అని నిలదీశారు. ఇవాళ నామా నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ అభిమాని మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన ఎన్నికలో సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. మూడు సార్లు గోపీని ఆదరించినట్లే సునీతను ఆదరించాలి. 1983 నుంచి చివరి వరకు ఎన్టీఆర్ వెంట ఉన్న నేత మాగంటి గోపీనాథ్. పదేళ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదరాబాద్‌లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా? ఖమ్మంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్‌పై రాశాం. ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను తొలగించారు. ఇవాళ ఉప ఎన్నిక కోసం ఎన్టీఆర్ విగ్రహం అని మాట్లాడుతున్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు అని మాజీ ఎంపీ నామా పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలి. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నాం. మాగంటి సునీతను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని నామా నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఇక్కడ స్థిరపడ్డ పక్క రాష్ట్రాల వారిని అక్కున చేర్చుకున్నాడు. రామోజీ రావును పక్కా రాష్ట్రం పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తే, నా రాష్ట్రం నుండి ఎవరిని అరెస్టు చేయడానికి వీలు లేదని, రామోజీ రావు మీద చెయ్యి కూడా పడకుండా కేసీఆర్ అడ్డుకున్నాడు అని నామా నాగేశ్వర్ రావు తెలిపారు.

## ఏ ఉద్యమానికైనా సిద్ధం

ప్రధాని మోడీ ఓట్ల దొంగ అని వైఎస్ షర్మిల విమర్శించారు. హర్యానా లో రాహుల్ పేల్చింది హై ఓల్టేజ్ హైడ్రోజన్ బాంబు అని వ్యాఖ్యానించారు .25లక్షల దొంగ ఓట్లు సృష్టించి సర్కార్ చోరీకి పాల్పడిందని ఆరోపించారు. హర్యానాలో బీజేపీ గెలుపు కోసం 25 లక్షల దొంగ ఓట్లను చేర్చిందని వ్యాఖ్యానించారు. దేశం ముందు బాగోతాన్ని, సత్యాన్ని రాహుల్ దేశం ముందు పెట్టారన్నారు. హర్యానాలో 8 ఓట్లకు ఒకటి దొంగ ఓటు అని చెప్పారు. హర్యానాలో కాంగ్రెస్ గెలిచేదన్నారు. కాంగ్రెస్‌కి బీజేపీకి మధ్య ఓట్ షేర్ పెద్ద తేడా లేదని తెలిపారు. కేవలం 1.18లక్షల ఓట్ల తేడాతో హర్యానాలో బీజేపీ అధికారంలో వచ్చిందన్నారు. 0.7 ఓట్ల తేడా మాత్రమే బీజేపీ మెజారిటీ అని చెప్పారు. హర్యానాలో జరిగింది సర్కార్ చోరీ అని వ్యాఖ్యానించారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ అన్ని కాంగ్రెస్ గెలుస్తుంది అని చెప్పారని, ఇది గమనించి దొంగ ఓట్లను సారథ్యంలో చేర్చారని వైఎస్ షర్మిల ఆరోపించారు.

# చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారు

జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై వైఎస్ జగన్ చర్చించారు. అనంతరం వారితో వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కల్మషం లేని రాజకీయ వ్యవస్థ మీ దగ్గర నుంచే ప్రారంభం అవుతుంది. మంచి రాజకీయాలకు బీజం విద్యార్థి దశలోనే పడుతుంది. మీరంతా జెన్ -Z తరంలో ఉన్నారు. భావి తరానికి మీరంతా దిక్సూచీ. రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి. పలానా వాడు మన రాజకీయ నాయకుడు అని కాలర్ ఎగరేసేకునేలా మనం ఉండాలి. మనలో ఆ గుణాలను, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి. ఈ రాష్ట్రం మనది కాబట్టి.. ఈ రాష్ట్రం బాగుండాలని మనమంతా కోరుకుంటున్నాం. ఉద్యోగాలు సంపాదించుకునే పరిస్థితిలోకి ప్రతి విద్యార్థి వెళ్లాల్సిన అవసరం ఉంది. కాని, ఆ పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయా?.

ప్రపంచంతో పోటీ పడాలి..

ఒక్క రాత్రిలోనే ఇవన్నీ జరగవు. ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి. ఒక నాయకుడు తన విజన్‌లో భాగంగా ఒక అడుగు వేస్తే, అవి ఫలితాలు ఇవ్వడానికి 10-15 సంవత్సరాలు పడుతుంది. అలాంటి ఆలోచనలు మనం చేయాలి. అది రియాల్టీలోకి వచ్చినప్పుడు భవిష్యత్తు తరాలు మారుతాయి. సమాజంలో విద్యార్థులుగా మీ పాత్ర అత్యంత కీలకం. మన ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకు వచ్చాం. కేజీ నుంచి పీజీ వరకూ మంచి చదువులు ఉండాలని భావించాం. పోటీ ప్రపంచంలో విజయాలు సాధించేలా మన ప్రభుత్వంలో ఆలోచనలు చేశాం. స్కూలుకు వెళ్లే పిల్లలకు ఓట్లు లేవని, ఏ రాజకీయ పార్టీ కూడా వారి గురించి పట్టించుకోదు. కాని, రేపు భవిష్యత్తును నిర్దేశించేది వాళ్లే. అందుకని స్కూళ్ల నుంచే మనం విప్లవాత్మక చర్యలు తీసుకు వచ్చాం. ప్రైవేటు స్కూల్స్‌తో పోటీపడేలా ప్రభుత్వ స్కూల్‌లను తీర్చిదిద్దాం. సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం ప్రారంభించాం. ఆ స్థాయి విద్యను మన పిల్లలకు మనం ఇవ్వాలి.

6,200 కోట్లు బకాయిలు..

మనకు పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు, మన పోటీ ప్రపంచంతోనే. ఎడెక్స్‌తో ఉచితంగా ఆన్‌లైన్ కోర్సులు ఇప్పించాం. ప్రపంచంలో అత్యుత్తమ యూనివర్శిటీలకు చెందిన కోర్సులు అందుబాటులోకి ఇచ్చాం. ఆయా యూనివర్శిటీలు సర్టిఫికెట్లు ఇచ్చేలా చేశాం. డిగ్రీల్లో కొత్త కోర్సులు తీసుకు వచ్చాం. మనం రాక ముందు 257 కాలేజీలకు మాత్రమే నాక్ రిజిస్ట్రేషన్ ఉంటే 2024 నాటికి 432కి పెరిగాయి. పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ తీసుకు వచ్చింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. కేవలం విద్యాదీవెన అనే ఒకే ఒక పథకం కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.20వేలు ఇచ్చాం. చదువుల కోసం అప్పులు పాలు కాకుండా చూశాం. కాని, ఇవాళ అన్నింటినీ ధ్వంసం చేస్తున్నారు. పిల్లలు చదవకూడదు అనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. ఏడు త్రైమాసికాల నుంచి ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఫీజు రియింబర్స్‌మెంట్‌లో రూ.4,200 కోట్లు పెండింగ్ ఉంది. వసతి దీవెన కింద రూ.2,200 కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,200 కోట్లు బకాయి పెట్టారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాయకత్వం తీసుకోవాలి.

1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం..

మన ప్రభుత్వ హయాంలో అక్షరాల ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇవ్వగలిగాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. 52 వేల మందిని ఆర్టీసీలో రెగ్యులరైజ్ చేశాం. హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో కూడా భారీగా ఉద్యోగాలు ఇచ్చాం.

# ఎలాంటి తప్పు చేయలేదని, అందుకే భయపడేది లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు. ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తనను తాను అంతకంటే ఎక్కువగా ఊహించుకోవద్దని సూచించారు. తమపై పెట్టే ఉత్తి కేసులు నిలబడవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అంగీకరించారని తెలిపారు. ఈ మేరకు ఆయన సాక్షి టీవీ ఛానల్ ముఖాముఖిలో మాట్లాడుతూ, ఇంత జరుగుతుంటే అమిత్ షా ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శించారు. రైతు బంధు, పెన్షన్ పెంపుకు, తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఢిల్లీకి మాత్రం వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానాతో పాటు ఇప్పుడు జరుగుతున్న బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ విధంగా పోరాడుతుందో అందరికీ తెలుసని అన్నారు. డబ్బులు ఇక్కడి నుంచే వెళుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి వేలాది కోట్ల రూపాయలను రాహుల్ గాంధీకి ముడుపుల రూపంలో రేవంత్ రెడ్డి పంపిస్తున్నారని, దానికి బీజేపీ సహకారం కూడా ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు. ఏదో అడ్డిమార్ గుడ్డిదెబ్బలో పేమెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారయని, లేకపోతే ఆయనకు అంత సీన్ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి ఏటీఎంలాగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు ఇకడి నుంచే పోతున్నాయని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలను ప్రతినెల ఇక్కడ నుంచే రేవంత్‌రెడ్డి పంపిస్తున్నారని, దీనికి కేంద్రంలోని బీజేపీ సర్కారు సహకరిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారని గుర్తుచేశారు. మరి పట్టుకోవాల్సిన పోలీస్ మంత్రిగా ఉండి అమిత్‌షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో బుధవారం ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ-కార్ రేసు విషయంలో తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఎందుకు భయపడతానని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఉన్నది 3 ఫీట్లు కానీ ఏదో 30 ఫీట్లు ఉన్నట్టుగా డైలాగులు కొడతారని ఎద్దేవా చేశారు. అంతకంటే ఎక్కువగా ఊహించుకుంటే అంతకంటే దీటుగా, ఘాటుగా తాము సమాధానం చెప్తామని అన్నారు. రేవంత్‌రెడ్డి పెట్టించే అక్రమ కేసులకు భయపడబోమని స్పష్టంచేశారు. హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అగ్రనేత అసదుద్దీన్ ఒవైసీ గతంలో రేవంత్‌రెడ్డిని ఆర్ఎస్ఎస్ అన్న అని సంబోధించారని కేటీఆర్ గుర్తుచేశారు. రెండేండ్లలో ఏమి నచ్చిందో తెలియదుగానీ ఆయనతో కలిసి అసద్ పనిచేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ బీహార్‌లో ఎంఐఎం పార్టీ బీజేపీ బీ టీమ్ అని అంటున్నారని, జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం కాంగ్రెస్ కోసం పనిచేస్తున్నదని, ఇదేమి చిత్రమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు అసదుద్దీన్ పరువు తీస్తున్నా, ఆయన వాళ్లతోనే ఎందుకు కలిసి తిరుగుతున్నారో అర్థంకావడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లేకుంటే ముస్లింలు లేరు అనే భ్రమలో నుంచి రేవంత్‌రెడ్డి బయటకు రావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ లేకుంటే ముస్లింలు లేరు అనే ఇలాంటి అడ్డగోలు మాటలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.

# బీఆర్ నాయుడుకు బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ

పని తక్కువ అని ఎద్దేవా చేశారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు దారుణంగా విఫలమయ్యారు. తిరుమలలో బ్లాక్ టికెట్ల దందా నడుస్తోందని భూమన ఆరోపించారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..బీఆర్ నాయుడు నేతృత్వంలో తిరుమల కొండపై అనేక అరాచకాలు జరుగుతున్నాయి. ఆయన భక్తులకు అందించిన ప్రత్యేక సేవలు ఏంటి?. రెండు గంటల్లో శ్రీవారి దర్శనం అవుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ నాయుడు తన కార్యాలయంలోనే సెటిల్‌మెంట్లు చేస్తున్నారు. టీటీడీ చైర్మన్‌గా ఆయన దారుణంగా విఫలమయ్యారు. వీసీ సదాశివమూర్తిని తిరుమల కొండపై బీఆర్ నాయుడు బండ బూతులు తిట్టారు. బీఆర్ నాయుడుకు బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ. తప్పులు ఎత్తి చూపడం నా బాధ్యత.. తప్పులు సరిచేసుకోవడం ఆయన బాధ్యత. వైఎస్సార్‌సీపీ హయాంలో అనేక ఆలయాలను నిర్మించాం అని చెప్పుకొచ్చారు. బీఆర్ నాయుడు ఏడాది పాలన.. అసమర్థుని జీవన యాత్ర లాగా అమోఘంగా ఉంది. చేతలకు చెల్లుచీటి, కోతలకు ధనుష్కోటి, కన్యాశుల్కం గిరీశంకు తలదన్నే విధంగా కోతలు కోస్తున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందే పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. టీటీడీపై కనీస పరిజ్ఞానం లేదు, ఏ అధికారి మిమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఈ అసహనాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పై దాడి చేస్తూనే ఉన్నారు.. ఉసిగొల్పుతున్నారు. వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు చనిపోయారు, 54 మంది గాయపడ్డారు. శ్రీవాణి ట్రస్టును రద్దు చేసేస్తాం అని చెప్పారు, ఆ తర్వాత మీకు జ్ఞానోదయం అయ్యింది. మా పాలనలో 918 కోట్లు వచ్చాయని చెప్పుకున్నారు, అందులో 500 కోట్లు శ్రీవాణి నిధులే. అధికారులను బెదిరిస్తున్నారు. భగవంతుడు ఇచ్చే కానుకలు మీ గొప్పతనంగా చెప్పుకోవడం మీ అసమర్థతకు నిదర్శనం. మీ పాలనలో భక్తులకు ఒరిగిందేమీ లేదు. అన్నదానంలో వడ చేర్చి డీజే సౌండ్‌కు మించి ప్రచారం చేశారు. వేల కోట్లు విలువైన టీటీడీ స్థలం ప్రైవేట్ ముంతాజ్ హోటల్‌కు కట్టబెట్టారు. టీటీడీ స్థలం ఏదైనా పవిత్రమైన స్థలమే. మీ పాలనలో మద్యం మత్తులో తిరుగుతున్నారు. మీ పాలనలో కాళ్లకు చెప్పులు వేసుకుని మహా ద్వారం వరకు వచ్చారు. పది రోజులు పాటు వైకుంఠ ఏకాదశి దర్శనం రద్దు చేయాలని కుట్రలు చేశారు. వేదిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తొలగించే అధికారం పాలకమండలికి లేదు. భక్తులకు మీరు చేసిన సేవ ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 10వేల ఆలయాలు నిర్మాణం చేస్తున్నాం అంటున్నారు. మేం చేసిన అభివృద్ధి మీరు కొనసాగిస్తున్నారు. తిరుమలలో బ్లాక్ టికెట్స్ దందా కొనసాగుతోంది. తిరుమలలో విజిలెన్స్ అధికారులు దందా కొనసాగిస్తున్నారు. బ్రాహ్మణ ద్వేషిగా మిమ్మల్ని ప్రజలు చూస్తున్నారు. టీటీడీలో డిప్యూటీ ఈవోలు బదిలీలు అని చెప్పి ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారు. స్వామి వారి ప్రథమ సేవకుడిగా ఉంటూ మాపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. మీరు చైర్మన్‌గా ఉండటం వల్ల భక్తులకు ఒరిగిందేమీ లేదు. స్విమ్స్ పూర్తిగా నిర్వీర్యం జరిగింది. టీటీడీలో ఏసీబీ అధికారులు విచారణకు ఆదేశించడం అంటే టీటీడీ విజిలెన్స్ అధికారులపై నమ్మకం లేకపోవడమే అవుతుంది. ఐపీఎస్ స్థాయి, గెజిటెడ్ స్థాయి అధికారులను అవమానించడమే అవుతుందని అన్నారు. ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నిన్న జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన తెలుగు ఫిలిం క్లబ్‌లో సినీ రంగ ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు.

# సింగపూర్ పర్యటనకు 78 మంది ఉత్తమ ఉపాధ్యాయులు

కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల్లో 78 మందిని అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం కోసం సింగపూర్‌కు పంపనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎంపిక చేసిన 78 మంది ఉపాధ్యాయులను ఈనెల 27వ తేదీన సింగపూర్ పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 2 వరకు వారం రోజుల పాటు ఈ బృందం సింగపూర్‌లోని ప్రముఖ పాఠశాలలను సందర్శిస్తుంది. అక్కడి బోధనా పద్ధతులు, తరగతి గదుల్లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికత, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. పర్యటన ముగిసిన తర్వాత, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఒక నివేదిక సమర్పించాలని కోరారు.

డిసెంబర్ 5న మెగా పీటీఎం

గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా డిసెంబర్ 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీట్ (పీటీఎం)ను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ, పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా రూపొందించిన 'లీప్' యాప్‌పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు (డీఈవోలు, ఎంఈవోలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని లోకేశ్ గట్టిగా ఆదేశించారు. పరిపాలనలో పారదర్శకత కోసం ఈ-ఆఫీసు విధానాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)పై లీప్-1 మార్గదర్శకాలకు అనుగుణంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 'కడప మోడల్ స్మార్ట్ కిచెన్ల' ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భవిత ఆటిజం సపోర్ట్ కేంద్రాల ఏర్పాటు, జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా 'పరఖ్' వంటి విధానాల అమలు, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌ల కోసం 8వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడం, అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్, డిజిటల్ లైబ్రరీల బలోపేతం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సమీక్షలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గెలుస్తుందనే విషయంలో అంశంలో ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ రోజు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇక ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో లేదని కామెంట్ చేశారు. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని.. అందుకు సర్వేల్లో కూడా ఆ విషయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.

# మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు. కూటమి ప్రభుత్వంపై సాక్షి మీడియా, వైసీపీ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని, ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు. నిన్న సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సున్నితమైన అంశాలపై కూడా వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఒక ప్రైవేట్ స్కూల్ బాలికపై లైంగిక దాడి జరిగిందని సాక్షి పత్రిక మొదట వార్త రాసి, ఆ తర్వాత రోజు అదే వార్తలో బాధితురాలు బాలిక కాదని, వివాహిత అని పేర్కొనడాన్ని మంత్రి అనిత తప్పుబట్టారు. పత్రికలో మార్పు చేసినప్పటికీ, వైసీపీ మాత్రం తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో బాలికపై లైంగిక దాడి జరిగిందంటూ ఎందుకు ప్రచారం కొనసాగిస్తోందని ఆమె ప్రశ్నించారు. ఇది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కూడా వైసీపీ సోషల్ మీడియాలో కల్పిత కథనాలను ప్రచారం చేసిందని మంత్రి అనిత ఆరోపించారు. "బాలికల మాన ప్రాణాలు, ప్రజల చావుల మీద కూడా ఇలాంటి రాజకీయాలు అవసరమా?" అని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి అంశంలోనూ సాక్షి, వైసీపీలు గోతికాడ నక్కల్లా పొంచి ఉండి, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామని, అంతేగానీ ఇలాంటి అబద్ధపు ప్రచారాలను సహించబోమని స్పష్టం చేశారు. సున్నితమైన అంశాల్లో తప్పుడు వార్తలు రాయడంపై తాము ఇప్పటికే చర్చించామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు. పోలీస్ శాఖ బహిరంగ నిర్వహించేందుకు ముందు అనుమతి ఇచ్చింది. తొలుత అనుమతిచ్చి ఆ తర్వాత రద్దు చేసింది. బహిరంగ సమావేశం నిర్వహించేందుకు పోలీసులు అనుమతి రద్దు చేయడంపై బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి ఇచ్చి ఎందుకు రద్దు చేశారని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసుల తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరబండకు నేనొస్తున్నా. ఎవరు అడ్డుకుంటారో చూస్తా.

# ఓలూరు రాయల చెరువు తెగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన కోలా ఆనంద్

**పరిసర గ్రామాల ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు సూచనలు**

**కేవిబి పురం , నవంబర్ 6, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**



కేవీబీ పురం మండలంలోని ఓలూరు రాయల చెరువు కట్ట తెగిపోవడంతో కలత్తూరు, హరిజనవాడ, పాతపాలెం వంటి గ్రామాలు నీటమునిగాయి. ఈ ఘటనపై తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ నాయకుడు కోలా ఆనంద్ ఆందోళన వ్యక్తం చేశారు.ఘటన వివరాలు తెలుసుకున్న కోలా ఆనంద్ మాట్లాడుతూ “తిరుపతి జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించాను. నీటమునిగిన గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు,వైద్యసదుపాయాలు అందేలా చూడాలి,” అని తెలిపారు.అలాగే ప్రజలు భయపడకుండా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రక్షణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు.ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక బృందాలు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి.

# పవిత్ర అర్ధనారీశ్వర ఆలయాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నేతలు

**- మధుసూదన్ రెడ్డి ప్రవర్తనపై కూటమి నాయకుల ఆగ్రహం**
**- దేవాలయాన్ని శుద్ధి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు**

**శ్రీకాళహస్తి, నవంబర్ 6, గాయత్రి వార్తలు:**





అర్ధనారీశ్వర స్వామి దేవాలయంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రవర్తన భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని శ్రీకాళహస్తి కూటమి నాయకులు మండిపడ్డారు. దేవాలయ పవిత్రతకు భంగం కలిగేలా ఆయన ఆలయం పరిసరాల్లో వీడియో తీసి అవాస్తవ ప్రచారం చేయడం తీవ్రంగా ఖండించారు.నిన్న ఆలయ పరిసరాల్లో “కరెంట్ లేకపోవడం, నీరు లేకపోవడం” అంటూ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో, కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాకతో ఆలయం అపవిత్రమైందని భావించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోమూత్రం, పసుపు నీటితో శుద్ధి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మ మాట్లాడుతూ“హిందూ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం దారుణం. ఆలయాన్ని తానే నిర్మించానని చెప్పడం విడ్డూరం. ఈ ఆలయం ఎన్నో తరాల క్రితమే నిర్మించబడింది” అని మండిపడ్డారు.దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఈవో బాపిరెడ్డి గారిని విమర్శించడం తగదని, అనవసరంగా రాజకీయాలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయ పరిసర ప్రాంతాల ఇసుకను దోచుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డికి అది మరచిపోయిందా అని ప్రశ్నించారు. “ఇకపై హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని” వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి లో స్కూల్ బస్సుల భద్రతా తనిఖీలపై సమీక్ష

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**





ఈరోజు శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ కార్యాలయంలో శ్రీకాళహస్తి పరిధిలోని పాఠశాలల మరియు కళాశాలల కరస్పాండెంట్లు మరియు ప్రిన్సిపాల్ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతము అన్ని స్కూల్ బస్సులు భద్రతాపరమైన తనిఖీలు చేయవలసిన అవసరం ఉందని అలాగే కొత్త బస్సులన్నిటికీ ఫైర్ అలారం సిస్టం మరియు ఫైర్ ప్రొటెక్షన్ సిస్టం ఏర్పాటు చేసి ఉండాలని తెలిపారు. 2019 కంటే పాత వాహనాలకి ఈ సిస్టము అవసరం లేదు కానీ అన్ని బస్సులకి రెండు అగ్నిమాపక యంత్రాలు మరియు అత్యవసర ద్వారం ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో అద్దాన్ని పగలగొట్టి బయటకు రావడానికి డైమండ్ ఎడ్జ్ హేమర్ ప్రతి వాహనంలో అమర్చాలని తెలిపారు. ప్రతి డ్రైవరు అనుకోని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక యంత్రాన్ని ఎలా వాడాలో తెలుసుకొని ఉండాలని ప్రమాద సమయంలో విద్యార్థులను త్వరితగతిన బస్సు నుండి బయటకు పంపాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు వారికి ఉన్న ప్రతి బస్సును భద్రతాపరమైన అన్ని అంశాలు చట్ట ప్రకారం ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు.ఏ విధమైన లోటుపాట్లు ఉన్న యెడల సరి చేసుకోవాలని తనిఖీలలో పట్టుబడిన యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మండల ప్రకటిస్తే ఉద్యమం..

**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**



ప్రజాభిప్రాయం లేకుండా మండలాలు ఏర్పాటు చేసే సహించేది లేదంటూ గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి.ఇటీవల కాలంలో పత్రికలలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పెదబయలు మండాలన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గొమంగి మండల కేంద్రంగా ప్రతిపాదనలు చేస్తున్నట్టు పత్రికల్లో కథనాలు ప్రత్యర్థం అవుతున్నాయని, ఇది పూర్తిగా ప్రజాభిప్రాయానికి విరుద్ధంఅని తప్పుడు ప్రకటనలు మానుకోవాలనీ, ఒకవేళ మండలాలు విభజిస్తే పెదబయలు , జి మాడుగుల రెండు మండలాల సరిహద్దు లో గల 10 పంచాయతీలకు కేంద్ర బిందువుగా అయినా మద్దిగరువుకు మండలము ఏర్పాటు చెయ్యాలని 10 పంచాయితీల తీర్మానం చెయ్యటం జరిగింది, ఈ తీర్మానాలు మండల రెవెన్యూ, డివిజన్ లెవెలోనే ఉండగా రెవెన్యూ శాఖ వాళ్ళు ఇది పూర్తిగా పరిశీలించకుండా ప్రభుత్వానికి నివేదిక ఎలా ఇస్తారని గిరిజన సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నాయి, మావోహిస్టు ప్రభావిత ప్రాంతంగా ముద్రిచబడి, అభివృద్ధి కీ దూరంగా ఉన్నా 10 పంచాయతీలకు అనుకూలమైన మద్దిగరువు మండలంగా ప్రకటించి అభివృద్ధి చెయ్యాలనీ ప్రజలా తీర్మానాలు చెయ్యటం జరిగింది, ఎటువంటి ప్రజాభిప్రాయం లేని గోమంగి నీ సబబు కాదు, సరైనటువంటి ప్రజాభిప్రాయం లేకుండా రెవెన్యూ శాఖ వాళ్ళు నివేదిక సమర్పిస్తే సహించేది లేదు భారీ ఎత్తున ఉద్యమిస్థాం, పంచాయితీల అభివృద్ధి కోసం చేస్తున్నా ఈ పోరాటంలో ఎవరైనా నాయకులు స్వాలాభం కోసం కొమ్ము కాస్తే ప్రజలు త్రివంగా ప్రతి గటిస్తారు, రాజకీయా మనుగడ లేకుండా చేస్తామని హెచ్చరిస్తున్నామనీ, నాయకులకు ఒకటి చెప్పదలుసుకున్నాము, ప్రజాభిప్రాయం మూలంగానే మండల ఏర్పాటు చెయ్యాలి తప్పా, రాజకీయ ప్రలోబలతో మీ సొంత ప్రయోజనాల కోసం ఉండకూడదు వ్యక్తి స్వలాభం కోసం కన్న ప్రజల సంక్షేమమే ముఖ్యమని గమనించాలి, మేము ఇచ్చిన తీర్మానాలు మరియు దరఖాస్తులను రాజకీయ నాయకుల కొమ్ము కాస్తూ పక్కదారి పట్టిస్తే సంబధిత అధికారులపై శాఖాపరమైన చర్యలకై ఉన్నత అధికారుల దృష్టికి పిర్యాదు చేస్తాము, ప్రజల నిర్ణయాలను అనుగుణంగానే మద్దిగరువు మండలం ఏర్పాటు చేసి మద్దిగరువు ప్రాంత అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# బెల్ట్ షాపులు జోరు అధికారులు పట్టించుకోరు





**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
అనకాపల్లి జిల్లాలోని చోడవరం మండల పరిసర గ్రామాల్లో వాడవాడలా మద్యం బెల్టుషాపులు కొనసాగుతున్నాయి. కూటమి నాయకులు, ఎక్సైజ్ అధికారుల అండ దండలతో మద్యం గొలుసు దుకాణాలు జోరు ఎక్కువైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్ లో లేకుండా చేస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామాల్లో వాడవాడల్లో పుట్టగొడుగుల్లా మద్యం బెల్ట్ షాపులు వెలిశాయి. మద్యం షాపులకు సమయపాలన ఉన్నప్పటికీ బెల్ట్ షాపులకు సమయపాలన లేకపోవడంతో బెల్ట్ షాపుల వద్ద మందుబాబులు మద్యం సేవించి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు. ఒక్కో మద్యం సీసాపై 50 రూపాయలు అదనంగా వేసి బెల్ట్ షాపులు విక్రయాలు చేస్తున్నప్పటికీ అధికారులు కానీ పోలీసులు సైతం స్పందించకపోవడం విచారకరం. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు జోరుగా విక్రయిస్తున్న విషయం కూటమి నాయకులకు సచివాలయ సిబ్బందికి తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడంతో వీరి ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని ఆరోపణలు లేకపోలేదు.పాత్రికేయులు ఎవరైనా ఎక్సైజ్ సిబ్బందికి ఫోన్ చేస్తే దాడులు చేస్తున్నారే కానీ వారికి తెలిసినప్పటికీ స్పందించడం లేదని విమర్శలు లేకపోలేదు. కొన్నిచోట్ల ఎక్స్చేంజ్ అధికారులు బెల్ట్ షాపులపై పదేపదే సార్లు దాడులు చేస్తున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు.మేము గ్రామ పెద్దల సమక్షంలో బెల్ట్ షాప్ ఒకటికి సుమారు మూడు లక్షల నుండి ఆరు లక్షల వరకు పాటల పాడుకున్నామనీ, ఇది కూడా గ్రామ సర్పంచి వార్డ్ నెంబర్ల, గ్రామ పెద్దలు సమక్షంలో కూటమి నాయకులు సమక్షంలో పాటలు పాడుకుని నిర్వహిస్తున్నప్పటికీ తమపై దాడులు చేస్తున్నారని కొంతమంది ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. లక్షలాది రూపాయలు గ్రామానికి కట్టుబడి కట్టి విక్రయాలు చేస్తుంటే ఎక్సైజ్ వారు దాడులు చేయడం భాగం కాదని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ ఈ గ్రామానికి ఆదాయం వస్తుందని కూటమి నేతలు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు బెల్ట్ షాప్ లో ఏర్పాటు చేయించారని నిర్వాహకులు చెబుతున్నారు. రాత్రి పది తర్వాత వైన్ షాప్ పక్కనే తెల్లవారులు అమ్ముతూ ఉంటారు. ఆ షాపులు అధికారులు కనిపించవా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన షాపులను పట్టించుకోకుండా గ్రామాల్లో లక్షలాది రూపాయలు చెల్లించి వేలంపాట ద్వారాబెల్ట్ షాపులు దక్కించుకొని నిర్వహిస్తుంటే తమపై పడని వారు ఫిర్యాదు చేస్తే దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని బెల్ట్ షాపు నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి దాడులు చేస్తే అన్ని షాపులపై దాడులు చేయలే కానీ తమకు అనుకూలంగా ఉన్న షాపులను విడిచిపెట్టి గ్రామాల్లో ఉన్న షాపులపై పడడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ప్రమాదం జరగడం దురదృష్టకరం ఎమ్మెల్యే ఇంటూరి





**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
ఉలవపాడు ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ప్రమాదం జరగటం దురదృష్టకరమని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారూ.మహిళలు కోలుకొని ఇంటికి వెళ్లే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం,ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చూసేందుకు వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో, మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. గాయపడిన వారు ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు కాగా, వారిలో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్ళు, రావినూతల లక్ష్మి కు ఒక కాలు విరిగిపోయింది.అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రివర్యులు నారా లోకేష్ ఈ ప్రమాదం పై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు.

# మాలేపాటి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను గురువారం ఉదయం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ గారితో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ , నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్. ఎం.డి. ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , అలాగే జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.దివంగత మాలేపాటి సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సుబ్బానాయుడు తో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# కలుషిత నీరు తాగి 8 మంది విద్యార్థులకు కామెర్లతో అస్వస్థ






**- తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి దంపతులు.**
**- అవసరమైతే సొంత ఆస్పత్రిలో చికిత్సలు.**
**- బోర్ ను సీజ్ చేయించిన ఎమ్మెల్యే**

**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
కలుషిత నీటిని తాగి బదుగులేరు ఎస్సీ కాలనీలో కామెర్లతో 8 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన చిన్నారులకు ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కనిగిరి మండలంలోని బదుగులేరు ఎస్సీ కాలనీలో 8 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, జ్వరంతో ఇబ్బంది పడిన ఘటనపై ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులను కనిగిరికి ఆసుపత్రికి తరలించగా, వారిలో 8 మందిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి వైద్యపరంగా పరిశీలించి వైద్య సేవ అందిస్తున్నారు, ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థులను ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సతీమణి ప్రముఖ గ్యాస్ట్రో ఎంటిరోలజిస్ట్ ప్రొఫెసర్ డా. ముక్కు కవిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైతే ఎమ్మెల్యే సతీమణి సొంత ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి కలుషితమే విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి కారణమని వైద్యాధికారులు ధ్రువీకరించారు. అనంతరం ఈ సంఘటనపై ఆర్డీవో ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి



బదుగులేరు గ్రామాన్ని సందర్శించి, విద్యార్థులు తాగిన బోరు నీటిని పరిశీలించారు. ఆ బోరును తక్షణం సీజ్ చేసి, చుట్టుపక్కల మురుగు నీరు, చెత్త తొలగించే చర్యలు చేపట్టమని ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 15 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ ఉండేలా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాజా కూరగాయలు ఆరోగ్యానికి మేలు

**- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**



**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
రైతు బజారులో తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, డా.కవిత ప్రచారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు రైతుల వద్ద నుంచి నేరుగా రైతు బజారుకు వచ్చే కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు.స్థానిక రైతు బజారును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రైతు బజారుకు వచ్చి తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని వారు పిలుపునిచ్చారు. రైతు బజారు వలన కూరగాయలు అన్నీ ఒకే చోట లభ్యం కావడం ఎంతో ఉపయోగకరమని తాజా ఆకుకూరలు ఆరోగ్యానికి మేలు కలిగిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, మనోజ్ నాయబ్ రసూల్,నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ విషయంలో పంచాయతి సెక్రటరీ లు విధిగా పనిచేయాలనీ జడ్పి సీ ఈ ఓ




**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
ఉద్యోగం చేయు విషయంలో పంచాయతి సెక్రటరీ లు అందరూ విధిగా పనిచేయాలని జిల్లాపరిషత్ సీ ఈ ఓ బి. చిరంజీవి అన్నారు. గురువారం కనిగిరి పట్టణ షాదీఖానలో డివిజన్ స్థాయి అధికారుల రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ లు పనివిధానం గురించి సీ ఆర్ పీ లకు తెలియచేయాల్సిన అవసరం వున్నదన్నారు. ముఖ్యంగా చెత్త బండి వస్తుందా లేదా అనే విషయాన్నీ క్రింది స్థాయి సిబ్బందికి సెక్రటరీ లు తెలియచేయాలి. సోమవారం నుండి శు క్రవారం వరకూ ఉదయం 11గంటలలోపు పనులు పూర్తి చేసి జిల్లాకు నివేదిక అందచేయాలి. ఈ విషయంలో మండలాధికారులు సంబంధిత ఉద్యోగులందరిని స్పీడ్ పెంచేలా చేయాల న్నారు. తడి చెత్త పొడి చెత్త నిల్వ లేకుండా చేయాలన్నారు. పాత రికార్డ్స్ సంబంధించి దహనం చేయడం అనేది చట్టరీత్యా నేరం. ఆ విషయంలో గోతి తవ్వి పూడ్చి వేయాలన్నారు. ట్రాక్టర్ ను ప్రైవేట్ వాళ్లకు అప్పగించకూడదన్నారు. ఎప్పటికి ప్రజలతోటి లింక్ అప్ అయిన డిపార్టుమెంటు మండల్ పరిషత్ కార్యాలయం అన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. జీతాలు తీసుకున్నపుడు సక్రమంగా పనిచేయాలని క్లాప్ మిత్ర కొన్ని మండలాల్లో తగ్గు స్థాయిలో వున్నదని ముఖ్యంగా ఎంపీడీఓ లు తగు భాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశం లో జిల్లాపరిషత్ అధికారి వెంకటేశ్వర్లు డివిజన్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరెడ్డి ఎంపీడీఓ లు సెక్రటరీ లు ఉద్యోగులు వున్నారు.

# శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అన్నప్రసాద మండపం తనిఖీ చేసిన చైర్మన్ కొట్టే సాయి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: మునిరత్నం**




శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సేవలో భాగంగా ప్రతిరోజూ ఉచితంగా భోజనాన్ని అందించే అన్నప్రసాద మండపాన్ని ఆలయ పాలకమండలి నూతన అధ్యక్షుడు శ్రీ కొట్టే సాయి ప్రసాద్ గారు ఈరోజు స్వయంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో మాట్లాడి, వారికి అందుతున్న భోజన సదుపాయాలు, కూర్చునే ఏర్పాట్లు, నీటి వసతి, పరిశుభ్రత వంటి అంశాలపై వివరంగా ఆరా తీశారు. భక్తుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తరువాత ఆయన భక్తులందరితో కలసి అన్నప్రసాదం స్వీకరించి సేవకుల మనోభావాలను ప్రోత్సహించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో సమావేశమై, వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి భక్తులకు మరింత శ్రద్ధతో, భక్తి భావంతో సేవ చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పాలకమండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్ గారు తెలిపారు.

# మెంథా తుఫాన్ బాధితులకు రెడ్ క్రాస్ సాయం




**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కే అనుష**

**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన నివసిస్తున్న పేదలకు కందుకూరు సబ్ డివిజన్ తరపున వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు,రగ్గులు ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ కే అనూష చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు రెడ్ క్రాస్ ద్వారా సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెడ్ క్రాస్ ద్వారా సేవలందిస్తున్న చన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికీ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోకందుకూరు సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా రామాంజనేయులు,డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మెట్రో బస్సు బ్రేక్ ఫెయిల్ – ఆవేదనలో ప్రయాణికులు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్: మునిరత్నం**





శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోకు చెందిన మెట్రో బస్సు (నంబర్ AP03 Z 5394) ఈరోజు ఉదయం 7 గంటల సమయంలో శ్రీకాళహస్తి నుండి తిరుపతి వైపుకు వెళు తుండగా మార్గమధ్యంలో కోకో కోలా ఫ్యాక్టరీ సమీపంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ ముందస్తుగా జాగ్రత్త పడి చాకచక్యంగా బస్సును నియంత్రించి ప్రమాదాన్ని తప్పించగలిగాడు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోయినప్పటికీ, ఈ సంఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఆర్టీసీ సిబ్బంది వేరే బస్సును ఏర్పాటు చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు పంపించారు. అయితే, ఇటీవలి కాలంలో మెట్రో బస్సుల్లో ఇలాంటి బ్రేక్ ఫెయిల్ ఘటనలు పునరావృతం అవుతున్నాయని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో అధికారులు బస్సుల సాంకేతిక పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రయాణికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న పూలికుంట్ల గ్రామస్తులు



**నవంబర్ 6, గాయత్రి వార్తలు:**
వైసీపీ పార్టీలో ఎండలేక 20 కుటుంబాలు టిడిపి తీర్థం తెచ్చుకున్నాయి. మండలంలోని రాళ్లపల్లి పంచాయతీ పూలి కుంట్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు గురువారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు గ్రాంధసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపి పార్టీలో ఇమడలేక టిడిపిలో చేరినట్లు తెలిపారు. టిడిపి పార్టీ అభివృద్ధికి తమ సాయసక్తుల కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. పార్టీలో ఏ లక్ష్యంతో చేరారో ఆ లక్ష్యాన్ని చేరెందుకు కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.